క్లుప్తంగా

పీవీకే-5 షాఫ్ట్ గనిలో జీఎం తనిఖీ

సింగరేణి(కొత్తగూడెం): కొత్తగూడెం ఏరియా పరిధిలోని పీవీకే-5 షాఫ్ట్ గనిని సోమవారం జనరల్ మేనేజర్ ఎం.శాలేంరాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గనిలో ఉత్పత్తి, రవాణా వివరాలపై మేనేజర్ పాలడుగు శ్రీనివాస్‌ను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో రమణారెడ్డి పాల్గొన్నారు.

రైతులకు అవగాహన

పాల్వంచరూరల్: మండలంలోని కోడిపుంజుల వాగు గ్రామాన్ని సోమవారం మండల వ్యవసాయశాఖ అధికారి శంకర్ సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు సాగుచేసిన పంటలను ఆయిన పరిశీలించారు. రైతులకు ఎరువులు, పురుగుమందుల వాడకంపై అవగాహన కల్పించారు. పంటలపై ఎరువులు, పురుగు మందుల వినియోగాన్ని తగ్గించాలని సూచించారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం

ఇల్లెందురూరల్: కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే పేదలకు న్యాయం జరుగుతుందని ఆ పార్టీ నాయకుడు డాక్టర్ రవినాయక్ అన్నారు. మండలంలోని రొంపేడు, కొమ్ముగూడెం, మామిడిగూడెం గ్రామ పంచాయతీల్లో సోమవారం గడపగడపకూ కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రవినాయక్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు మంగీలాల్, కిషన్, ధారావత్ కృష్ణ, శ్రీనివాస్, సతీశ్, గోపాల్, పసిక తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

మెనూ అమలులో నిర్లక్ష్యం

ఇల్లెందు: ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన మెనూ అమలు చేయకపోగా, సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని ఏఐఎస్ఎఫ్ నాయకులు ఆరోపించారు. పట్టణంలోని పలు పాఠశాలల్లో సోమవారం పర్యటించిన ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వి.హరీశ్‌గౌడ్ తదితరులు మాట్లాడుతూ.. డైనింగ్ హాళ్లు, తాగునీటి వసతి లేక విద్యార్థులు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారని చెప్పారు. కార్యక్రమంలో వినయ్, రాజ్‌కుమార్, సాయి, భారత్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన మహిళకు ఆర్థిక సాయం

పాల్వంచ: రక్తహీనత, తెల్లరక్తకణాల లోపంతో ఓ ఆదివాసీ గర్భిణి పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిలో చేరింది. ఆమెకు సకాలంలో వైద్య సిబ్బంది ఆపరేషన్ చేయడంతో తల్లి, బిడ్డ క్షేమంగా ఉన్నారు. కాగా, కనగాల అనంతరాములు దంపతులు సదరు మహిళకు ఆర్థిక సాయం అందించారు. పాలు, పండ్లు, బ్రెడ్, బట్టలు అందించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ ముక్కంటేశ్వరరావును శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు గడ్డం ఆదిబాబు, చంద్ర రవి, కాంపెల్లి కనకేశ్, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బస్‌పాస్‌ల అందజేత

జూలూరుపాడు: మండలంలోని కాకర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవార హెచ్‌ఎం బి.బాలాజీ బస్‌పాస్‌లను అందించారు. దాతల సహకారంతో దూర ప్రాంతాల నుంచి కాకర్ల హైస్కూల్‌కు వస్తున్న విద్యార్థులకు ఈ బస్‌పాస్‌లను ఇచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.శ్రీనివాసరావు, మిర్యాల రమేశ్, ఎం.శ్రీనివాసరావు, శ్రీనివాసరెడ్డి, బాలు, ఎస్ఎంసీ చైర్మన్ రాచబంటి కృష్ణారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరణ

జూలూరుపాడు: ఉపాధ్యాయుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని పీఆర్‌టీయూ మండల అధ్యక్షురాలు కళావతి డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యంలో ఆగస్టు 5 వరకు చేపట్టే నిరసన కార్యక్రమాల కరపత్రాలను సోమవారం పడమటనర్సాపురం హైస్కూల్‌లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం దుర్గాప్రసాద్, బి.ఉపేందర్, బి.చంద్రశేఖర్, డి.లింగయ్య, బి.సీతారాములు, ఎస్కే ఆరీఫ్, శంకర్, రవికుమార్, కృష్ణవేణి, శారద, కృష్ణకుమారి, భావ్‌సింగ్, వీరయ్య పాల్గొన్నారు.

వీధి కుక్కలకు కు.ని.

ఇల్లెందు: వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసేందుకు మున్సిపల్ అధికారులకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా సోమవారం అధికారులు వీధి కుక్కలను పట్టి తరలించారు. జిల్లా జంతు హింస నివారణ సంఘం సభ్యుడు జేవీఎస్ చంద్రశేఖర్, పశు సంవర్ధకశాఖ ఏడీ డాక్టర్ విజయ, మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ రాధాకృష్ణ, జంతు ప్రేమికుడు సతీశ్‌ఖండేల్‌వాల్, కౌన్సిలర్ కటకం పద్మావతి తదితరులు పర్యవేక్షించారు.

పనుల పరిశీలన

కొత్తగూడెంటౌన్: పట్టణ పరిధిలోని శ్రీవిజయ విఘ్నేశ్వరస్వామి దేవస్థానం (గణేశ్ టెంపుల్)లో అభివృద్ధి పనులను సోమవారం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సీహెచ్ రమేశ్ బాబు పరిశీలించారు. పూర్తి వివరాలను ఆలయ ఈఓ సులోచనను అడిగి తెలుసుకున్నారు. పలు సూచనలు, సలహాలిచ్చారు. కార్యక్రమంలో అర్చకులు పాల్గొన్నారు.

అసంపూర్తిగా నిర్మాణాలు

- పునాదులు, పిల్లర్ల దశల్లోనే బంజారా, అంబేడ్కర్‌భవన్‌లు
- ఇప్పట్లో పనులు పూర్తికావడం కష్టమే
- పర్యవేక్షణలేమితోనే జాప్యం


గుంతల స్థాయిలోనే ఆగిన అంబేడ్కర్‌భవన్ పనులు


పిల్లర్ల దశలోనే ఉన్న బంజారాభవన్ నిర్మాణ పనులు

ఇల్లెందు: రూ.కోట్ల అంచనా వ్యయంతో మొదలైన భవనాలు పునాదులు, పిల్లర్ల దశ దాటడం లేదు. దీంతో శుభకార్యాలు, సమావేశాల నిర్వహించాలనుకునేవారికి నిరాశే ఎదురవుతోంది. ఇల్లెందులో బంజారాభవన్‌కు 2022 ఫిబ్రవరి 15న శంకుస్థాపన చేయగా, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ భవన్‌కు మే 18న శంకుస్థాపన జరిగింది. ఈ రెండు భవనాల పనులు కూడా నత్తనడకన సాగుతుండటంతో ఇప్పట్లో పూర్తయ్యే అవకాశం కనిపించడం లేదు. కారణాలు ఏమైనా పనులు ముందుకు సాగకపోవడం విమర్శలకు తావిస్తోంది.

పనులు ఇలా..

బంజారాభవన్ పిల్లర్ల దశలో ఉండగా, అంబేడ్కర్ భవన్ అయితే పిల్లర్ల గుంతలు తవ్వి వదిలేశారు. బంజారాభవన్‌ను రూ.1.20 కోట్లు, అంబేడ్కర్ భవన్‌ను రూ.2.15 కోట్ల వ్యయంతో నిర్మించాలని ప్రతిపాదనలు సిద్ధం చేశారు. తొలుత అంబేడ్కర్ భవనానికి కూడా రూ.1.15 కోట్లు మంజూరు కాగా, ఇంజనీరింగ్ అధికారుల ప్రతిపాదలతో మరో రూ.కోటి నిధులు డీఎంఎఫ్ నుంచి కేటాయించారు. ఇక బంజారాభవన్‌కు కూడా నిధులు సరిపోవంటున్నారు. వచ్చిన నిధులు సరిపోతాయో, లేదో తెలియదు కానీ వచ్చిన నిధులతో పనులు చేపట్టకపోవడం గమనార్హం.

సభలు, సమావేశాల నిర్వహణకు అవస్థ..

వివిధ కులాల వారి ఇళ్లలో జరిగే శుభకార్యాల కోసం కాకుండా సభలు, సమావేశాల నిర్వహణకు ఇబ్బంది రావొద్దని బంజారాభవన్, అంబేడ్కర్ భవన్ నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు. కానీ, పనులు పిల్లర్ల దశ కూడా దాటకపోవడంతో నిర్ణీత గడువులోగా పూర్తయ్యేలా కనిపించడం లేదు. అటు అధికారులు, ఇటు ప్రజాప్రతినిధుల పర్యవేక్షణ లోపమే పనుల్లో జాప్యానికి కారణమనే విమర్శలు వస్తున్నాయి.

వేగంగా పూర్తి చేయాలి..



బంజారాల కోసం ఉద్దేశించిన బంజారాభవన్‌ను వేగంగా పూర్తి చేయాలి. శంకుస్థాపన చేసి ఏడాది గడిచినా పనులు ఏమాత్రం జరగలేదు. త్వరగా పూర్తిచేస్తే సభలు, శుభకార్యాల నిర్వహణకు వెసలుబాటు కలుగుతుంది. ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవాలి.

మోతీలాల్, ఎన్డీ నేత,
కొమురారం, ఇల్లెందు మండలం

పునాదులు దాటలేదు..



అంబేడ్కర్ భవన్ నిర్మాణం కోసం గత మే 18న శంకుస్థాపన చేశారు. కానీ, నేటికీ పనులు పునాదుల దశ కూడా దాటలేదు. అధికారుల పర్యవేక్షణ లోపంతో పనుల్లో తీవ్ర జాప్యం జరిగింది. ఇంతలోనే వర్షాకాలం వచ్చేసింది. వర్షాలు తగ్గాక అయినా పనులు వేగంగా పూర్తిచేయాలి.

–అంకెపాక నవీన్, కౌన్సిలర్,
ఇల్లెందు 24 ఏరియా

సజావుగా మున్సిపల్ సమావేశం


మాట్లాడుతున్న చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి

కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడెం మున్సిపాలిటీ కార్యాలయంలో సోమవారం కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎజెండాలోని అంశాలపై చర్చించారు. హరితహారంలో భాగంగా మొక్కలను తరలించేందుకు వాహనాలు, వర్కర్లు, ట్రాక్టర్లు, జేసీబీ కోసం రూ.25.98 లక్షలు, కిన్నెరసాని తాగునీటి సరఫరా నిర్వహణలో భాగంగా ఆలం, క్లోరిన్ గ్యాస్ సిలిండర్లు, మెటీరియల కోసం రూ.14 లక్షలు, పారిశుద్ధ్య పనులకు ఆటంకం కలుగకుండా వాహనాల మెయింటెనెన్స్, మరమ్మతుల కోసం రూ.5 లక్షలకు కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. అలాగే, పునరావాస కేంద్రాల కోసం రూ.5 లక్షలు, ఫాగింగ్ యంత్రాల కొనుగోలు, పాత యంత్రాల మరమ్మతులకు రూ.2లక్షలు, మురుగుకాలువల్లో దోమల మందు పిచికారీ యంత్రాల కొనుగోలుకు రూ.లక్షకు కూడా ఆమోదం తెలిపారు. యల్వీ సత్యనారాయణ, డీఈ రవికుమార్ పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ చేస్తున్న జీఎంలకు సన్మానం


జీఎం స్వామినాయుడిని సన్మానిస్తున్న డైరెక్టర్లు

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణిలో సుమారు 40 ఏళ్లు వివిధ ఏరియాల్లో పనిచేసి మంగళవారం ఉద్యోగ విరమణ పొందుతున్న ముగ్గురు జీఎంలను సోమవారం సింగరేణి ప్రధాన కార్యాలయంలో డైరెక్టర్లు సన్మానించారు. ఈ సందర్భంగా సెంట్రల్ వర్క్‌షాపు జీఎం ఎల్‌వీ గణపతిరావు, జీఎం ఈఅండ్‌ఎం (సీహెచ్‌పీఎస్) స్వామినాయుడు, ఎస్ఓటూ డైరెక్టర్ ఈఅండ్‌ఎం సూర్యకుమార్‌కు డైరెక్టర్లు (పా) ఎన్.బలరామ్, డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎన్వీకే శ్రీనివాస్, డైరెక్టర్ పీఅండ్‌పీ వెంకటేశ్వరరెడ్డి పుష్పగుచ్ఛం ఇచ్చి, శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో జీఎం సీపీపీ జక్కం రమేశ్, జీఎం సేఫ్టీ గురవయ్య, జీఎం పర్చేజ్ సుబ్బారావు, జీఎం సర్వే పీఎస్‌కే రవి, జీఎం ఎడ్యుకేషన్ ఎస్.వెంకటేశ్వరరావు, జీఎం ఎక్స్‌ప్లోరేషన్ బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వరి సాగుపై రైతులకు అవగాహన


రైతులకు అవగాహన కల్పిస్తున్న అన్నపూర్ణ

టేకులపల్లి: మండలంలోని కొత్తతండా (జి) గ్రామంలో మండల వ్యవసాయాధికారి నీరుడు అన్నపూర్ణ పర్యటించి, వరినాట్లపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నారు కొనలను తుంచి నాటు వేయాలని సూచించారు. ఆకు చివరి భాగంలో కాండం తొలుచుపురుగు, సుడిదోమ గుడ్లు పెడుతుందని, కొనలను తుంచడం వల్ల పురుగు ఉధృతి తగ్గించుకోవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వరిసాగులో పాటించాల్సిన మెళకువలు, వినియోగించాల్సిన ఎరువులు, పురుగుమందులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఈఓ జె.భాగ్యశ్రీ, రైతులు పాల్గొన్నారు.

జూలూరుపాడు చేరిన యాత్ర

జూలూరుపాడు: విద్యారంగంతో పాటు సంక్షేమ హాస్టళ్లలో సమస్యలు పరిష్కరించాలనే డిమాండ్‌తో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యాన చేపట్టిన సంఘర్షణ సైకిల్‌యాత్ర సోమవారం జూలూరుపాడు చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక నాయకులు స్వాగతం పలికారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గార్లపాటి పవన్‌కుమార్, బి.వీరభద్రం మాట్లాడారు. జూలై 25న చర్లలో ప్రారంభమైన యాత్ర ఆగస్టు 7న కలెక్టరేట్ వద్ద ముగుస్తుందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందిస్తామనే హామీని విస్మరించడమే కాక పాఠశాలలు, హాస్టళ్లలో సమస్యల పరిష్కారాన్ని మరిచిందని ఆరోపించారు. నాయకులు వల్లమల చందర్‌రావు, బానోత్ మధు, గార్లపాటి వెంకటి, చీమలపాటి భిక్షం, బొల్లి లక్ష్మయ్య, గోవింద్, బోడా అభిమిత్ర, గోపి, నాగకృష్ణ, వెంకటేశ్, రామ్‌చరణ్, ప్రవీణ్, పవన్, అనిల్, గణేశ్, శ్రీరాం, నరేందర్, శ్రీహర్ష, శివ, నవీన్ పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు సత్కారం


కమిషనర్‌ను సన్మానిస్తున్న సొసైటీ సభ్యులు

పాల్వంచ: పట్టణంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని గ్రీన్ ఎర్త్ సొసైటీ వ్యవస్థాపకుడు రమేశ్ రాథోడ్ అన్నారు. సోమవారం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ స్వామిని సొసైటీ ఆధ్వర్యంలో సన్మానించారు. అనంతరం పలు సమస్యలపై వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు దాసరి కిరణ్‌కుమార్, వీరునాయక్, దుర్గాప్రసాద్, ప్రవీణ్, మంగీలాల్, అనిల్‌నాయక్, రాజేశ్, భరత్, రామ్మూర్తి, వీరు, నరేశ్, కిరణ్, చందు, వేణు, శ్రీను, దేవరాజ్, సురేశ్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

లింగన్నకు ఘన నివాళులు


ఇల్లెందు: నివాళులర్పిస్తున్న ఎన్డీ నాయకులు

ఇల్లెందురూరల్: న్యూడెమోక్రసీ అజ్ఞాత దళ కమాండర్ లింగన్న నాలుగో వర్ధంతిని మండలంలోని చల్లసముద్రం క్యాంప్ సెంటర్‌లో ఎన్డీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. అమరవీరుల స్తూపం వద్ద ఎర్రజెండా ఎగురవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎన్డీ అనుబంధ పీఓడబ్ల్యూ నాయకురాలు కల్తీ సుభద్ర మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాలు, కార్మిక, కర్షకుల కోసం సుదీర్ఘకాలం పోరాటాలు నిర్వహించిన లింగన్న స్ఫూర్తితో నేటి పాలకుల ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు గురుస్వామి, రంగయ్య, అనిల్‌రెడ్డి, బాబుసాహెబ్, అక్బర్, భద్రన్న పాల్గొన్నారు.

జూలూరుపాడులో..

జూలూరుపాడు: లింగన్న ఆశయ సాధనకు కృషి చేయాలని సీపీఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కందగట్ల సురేందర్, మండల కార్యదర్శి వల్లోజీ రమేశ్ పిలుపునిచ్చారు. సోమవారం లింగన్న 4వ వర్ధంతిని ఎలుకలొద్దు, రాచబండ్ల కోయగూడెం, పడమటనర్సాపురం గ్రామాల్లో నిర్వహించారు. కార్యక్రమంలో ఏనుగు సీతయ్య, ఈసాల ఎర్రయ్య, విమల, మడి సురేశ్, బచ్చల నాగేశ్వరరావు, గుర్రం అర్చన, నరసింహారావు పాల్గొన్నారు.

తారురోడ్ల నిర్మాణం వెంటనే చేపట్టాలి

సింగరేణి(కొత్తగూడెం): మున్సిపాలిటీ పరిధిలోని రామవరంలో తారురోడ్ల నిర్మాణానికి సింగరేణి నుంచి రెండేళ్ల కిందట నిధులు మంజూరైనందున వెంటనే పనులు ప్రారంభించాలని పదో వార్డు కౌన్సిలర్ మునిగడ పద్మ డిమాండ్ చేశారు. వార్డులోని పలు రహదారులను సోమవారం పరిశీలించిన ఆమె మాట్లాడుతూ రోడ్ల నిర్మాణం వెంటనే చేపట్టి ప్రజలను ప్రమాదాల బారి నుంచి కాపాడాలని కోరారు. పది రోజులుగా కురిసిన వర్షాలతో రహదారులన్నీ గుంతలమయమయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో మునిగడప వెంకటేశ్వర్లు, ఎండీ గౌస్, సాయి, ఎండీ పాషా, సరస్వతి, కమలాదేవి తదితరులు పాల్గొన్నారు.

టిప్పర్ ఢీకొని వృద్ధుడు మృతి

టేకులపల్లి: రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న వృద్ధుడిని టిప్పర్ ఢీకొట్టింది. దీంతో వృద్ధుడు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి.. మండలంలోని చుక్కలబోడు గ్రామానికి చెందిన బాణోతు మంగ్యా (70) సోమవారం రాత్రి 10 గంటల సమయంలో రోడ్డుపై నడుచుకుంటూ స్వగ్రామానికి బయలుదేరాడు. కేటీసీకి బొగ్గు కోసం వెళ్తున్న టిప్పర్ వృద్ధుడిని ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఎస్ఐ రమణారెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రుడిని 108లో కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు ప్రకటించారు. మృతుడికి ఇద్దరు కుమారులు, ఆరుగురు కుమార్తెలున్నారు.

అల్లర్లను నియంత్రించడంలో విఫలం


ర్యాలీలో మాట్లాడుతున్న వి.హనుమంతరావు

పాల్వంచ: మణిపూర్‌లో జరుగుతున్న అల్లర్లను నిలువరించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని పాల్వంచ మండల ఐక్య క్రైస్తవ కార్యాచరణ సమితి నాయకులు అన్నారు. సోమవారం సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ చేపట్టి, అంబేడ్కర్ సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మణిపూర్‌లో క్రైస్తవులు, ఆదివాసీల మీద తీవ్రమైన దాడులు జరుగుతున్నాయని తెలిపారు. ఇళ్లు, చర్చీలు, ఆస్తులు ధ్వంసం చేస్తున్నా పాలకులకు పట్టడం లేదన్నారు. అనంతరం తహసీల్దార్ రంగా ప్రసాద్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షుడు ఎం.జాన్‌విల్సన్, సెక్రటరీ ఎస్.ప్రేమ్‌దాస్, టైటస్, రవి, జయరాజు, ఎన్.నాగభూషణం, పెద్ద నాగేశ్వరరావు, కాంతారావు, యేసుదాసు, మోషే, నాగేశ్వరరావు, బి.జాన్సన్, భూషణం, విజయ్‌కుమార్, అనిల్‌కుమార్, సూరిబాబు, మంజూర్ అలీఖాన్, రెహమాన్, ఖాజామియా తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రపతి పాలన విధించాలి

మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించాలని మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావు అన్నారు. ర్యాలీ సందర్భంగా సంఘీభావం తెలిపి మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వంలో ఇలాంటి ఘటనలు నిత్యకృత్యంగా మారాయని చెప్పారు. కార్యక్రమంలో ఎడవల్లి కృష్ణ, ఎర్రా కామేశ్ పాల్గొన్నారు.

ఎన్డీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా


ధర్నా చేస్తున్న ఎన్డీ నాయకులు

సూపర్‌బజార్(కొత్తగూడెం): ముంపు ప్రాంత ప్రజల సమస్యలను పరిష్కరించాలని, పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ప్రదర్శన నిర్వహించడంతోపాటు కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఎన్డీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఆవునూరి మధు, జిల్లా సహాయ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు మాట్లాడారు. కందగట్ల సురేందర్, వీరమల్ల ఉమ, ఎం.మల్లికార్జున్‌రావు, ఎం.సతీశ్, ఎన్.నాగయ్య, ఎట్టి నరసింహారావు, జి.లాలయ్య, రియాజ్, సత్య నారాయణ, వి.రమేశ్, వినోద, లలిత, సమ్మయ్య, గణేశ్, సుక్కారావు జోగారావు పాల్గొన్నారు.

మంజూరైన పట్టాలివ్వాలని..

మంజూరైన పోడు పట్టాలు ఇవ్వాలని కోరుతూ లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ల రైతులు సోమవారం సీపీఎం మండల కమిటీ, రైతు సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. వాంకుడోత్ అమర్‌సింగ్, వాంకుడోత్ కోబల్, రాందాస్, లాల్‌సింగ్, సురేశ్, బాలు, రామ్, అమర్‌సింగ్, శ్రీరామ్, సేవిరి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో వైరా ఎమ్మెల్యే పర్యటన


నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రాములునాయక్

జూలూరుపాడు: మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ విస్తృతంగా పర్యటించారు. అన్నారుపాడు గ్రామానికి చెందిన తోటకూరి కృష్ణయ్య మృతి చెందడంతో అతడి భౌతికాయాన్ని ఎమ్మెల్యే సందర్శించి నివాళులర్పించారు. జూలూరుపాడుకు చెందిన సిరిపురపు రామారావు ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఆయా కార్యక్రమాల్లో లావుడ్యా సోనీ, లకావత్ గిరిబాబు, ఎదళ్లపల్లి వీరభద్రం, వేల్పుల నరసింహారావు, రోకటి సురేశ్, రామిశెట్టి రాంబాబు, పొన్నెకంటి సతీశ్‌కుమార్, సున్నా రంగారావు, బానోత్ పద్మ, చౌడం నరసింహారావు, యల్లంకి పుల్లయ్య, దేవరకొండ కిరణ్, మోదుగు రామకృష్ణ, ఫణితి వెంకటేశ్వర్లు, బానోత్ ధర్మా, తాళ్లూరి రామారావు, రామిశెట్టి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పల్లెల్లో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు


ఒడ్డుగూడెంలో చెత్త తొలగిస్తున్న కార్మికులు

ఇల్లెందురూరల్: మండలంలోని పలు గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పంచాయతీ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. కార్మికులు కొంతకాలంగా సమ్మె చేస్తుండటానికి తోడు పక్షం రోజులపాటు భారీ వర్షాలు కురవడంతో పల్లెలన్నీ అధ్వానంగా తయారయ్యాయి. పరిస్థితి మెరుగుపర్చేందుకు పంచాయతీల్లో యుద్ధప్రాతిపదికన పనులు కొనసాగుతున్నాయి. పనులను డీఎల్‌పీఓ రాజీవ్‌కుమార్ స్వయంగా పర్యవేక్షించారు.

పాఠశాలలో పరిశుభ్రత చర్యలు

ఇల్లెందు: సింగరేణి ఇల్లెందు ఏరియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆజాదీకా అమృత్ మహోత్సవ్ ఉత్సవాలను పురస్కరించుకుని పాఠశాలలో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం జీఎం జాన్‌ఆనంద్ ఆదేశాల మేరకు సింగరేణి పాఠశాలలో 125వ వారంలో భాగంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు పరిశుభ్రత చర్యలు చేపట్టారు. హెచ్‌ఎం టి.వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు నర్సమ్మ, శ్రీనివాస్, సీతమహాలక్ష్మీమేరి, పద్మావతి, సుధాకర్, వీరభద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

గుండ్లరేవు గ్రామంలో వైద్యశిబిరం


ప్రజలకు వైద్యపరీక్షలు చేస్తున్న సిబ్బంది

జూలూరుపాడు: అన్నారుపాడు హెల్త్ సబ్ సెంటర్ పరిధిలోని గుండ్లరేవు గ్రామంలో సోమవారం స్థానిక పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్యశిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేశ్వర్లు ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. జ్వరంతో బాధపడుతున్న వారి నుంచి వైద్యసిబ్బంది రక్తనమూనాలు సేకరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు, అంటువ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. జలుబు, దగ్గు, జ్వరంతో బాధపడే వారు కాచి చల్లార్చిన నీళ్లు తాగాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎస్ రత్నకుమార్, హెల్త్ అసిస్టెంట్ కృష్ణ, ఏఎన్‌ఎం వెంకటముత్యం, నాగలక్ష్మి పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించాలని వినతి

స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని కోరుతూ ఏఐవైఎఫ్ మండల సమితి ఆధ్వర్యంలో సోమవారం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు పగడాల అఖిల్, ఎస్కే చాంద్‌పాషా మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడుతున్నారని, అన్ని గ్రామాల్లో వైద్యశిబిరాలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు రేగముడి పుల్లారావు, రమేశ్ పాల్గొన్నారు.

న్యాయవాది కిడ్నాప్, హత్య దారుణం

కొత్తగూడెంటౌన్: బెజవాడకు చెందిన న్యాయవాది రాయసం ఆదిశేషు విఠల్‌బాబును కిడ్నాప్ చేసి హత్య చేయడం దారుణమని కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేశ్‌కుమార్‌మక్కడ్ అన్నారు. సోమవారం కోర్టు ఆవరణలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం సంతాపం ప్రకటించారు. కార్యక్రమంలో దుంద్ర రమేశ్, రావిలాల రామారావు, కాసాని రమేశ్, సంతోష్‌లాల్ సాహూ, పిట్టల రామారావు, యాసా యుగేందర్, ఎ.మనోరమ పాల్గొన్నారు.

సంప్రదాయాలకు ప్రతీక పండుగలు


వేడుకల్లో పాల్గొన్న నాగా సీతారాములు

సుజాతనగర్: గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా పండుగలు నిలుస్తాయని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. మండలంలోని రూప్లాతండాలో సోమవారం జరిగిన తీజ్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతిని ఆరాధిస్తూ జరుపుకునే పండుగే తీజ్ అని చెప్పారు. కార్యక్రమంలో చింతలపూడి రాజశేఖర్, చిమట నాగేశ్వరరావు, క్లోం నరసింహారావు, భూక్యా మోహన్ తదితరులు పాల్గొన్నారు.